# ఛీ ఛీ ఏం మగాళ్ళు



స్వామి

డ్రైవర్ని వెళ్ళిపొమ్మని చెప్పి స్టేషన్ లోపలికి నడిచాను. హాండ్ బేగ్ లో టికెట్ మరోసారి చూసుకుని ట్రైన్ టైము చూశాను. అరగంట పైగా-లేటు. విసుక్కుంటూ కాలక్షేపం కోసం ఏదైనా మాగజైన్ని కొందామని బుక్‌షాప్‌కు వెళ్ళాను. వీక్లీ ఒకటి, ఒక బిస్కట్ పేకెట్ తీసుకుని బాస్కెట్ లో వడేశాను.

స్టేషన్ అంతా గందరగోళంగా వుంది. అదృష్టవశాత్తు స్టేషన్ చివరగా వున్న బెంచి ఖాళీగా వుంది. పోయి కూర్చుని మాగజైన్ తిరగేస్తున్నాను.

ఒక అయిదు నిమిషాలకు ఒక పెద్ద మనిషి వచ్చి బెంచి ఆ చివరగా కూర్చున్నాడు. 'ఇంకెక్కడా ఖాళీ లేనట్లు ఇక్కడే కూర్చోవాలా?' అని మనసులో తిట్టుకుని-ఈ చివరకు సర్దుకుని. మళ్ళీ మ్యాగజైన్ లో మునిగిపోయాను.

పేజీ త్రిప్పి చూస్తూ. సర్దుకుని కూర్చుని అతనివైపు చూశాను. ఏదో ఆలోచనలో ఉన్నట్లున్నాడు. బెంచీ మీద వున్న బిస్కట్ పేకెట్ ఓపెన్‌చేసి. ఒక బిస్కట్ తీసుకొని ప్రక్కన పెట్టాను. ఇంకొక బిస్కట్ తీసుకుంటూ యాధాలాపంగా అతనివైపు చూసేసరికి. అతను కూడా బిస్కట్ తింటున్నాడు. అనుమానం వచ్చి మాగజైన్ లోంచి ఓరగా చూస్తున్నాను. అతను మరొక బిస్కట్ తీసుకున్నాడు.

'ఛీ! ఛీ! ఈ మగాళ్ళ బుద్ధులన్నీ యింతే!' అని మనసులో తిట్టుకుంటూ మరొక బిస్కట్ తీసుకున్నాను. ఇంకా ఒక బిస్కట్ మాత్రమే వుంది. ఏమి చేస్తాడో అని- మాగజైన్ చూస్తున్నట్లు నటిస్తూ ఊపిరి బిగపట్టి చూస్తున్నాను. సగం ముక్క విరిచి తీసుకొని మిగతా సగం ముక్క వున్న పాకెట్‌ను కొద్దిగా నా ముందుకు తోశాడు.

ఇంతలో ట్రైన్ వచ్చి ఆగింది. 'ఛీ ఛీ' అనితిట్టుకుంటూ వడివడిగా అడుగులేశాను. నా కంపార్ట్‌మెంట్ వెదికి సీటు చూసుకుని స్థిమితపడేసరికి ట్రైన్ బయలుదేరింది.

మాగజైన్ బాస్కెట్‌లో పడేద్దామని తెరిచేసరికి అందులో బిస్కట్ పేకెట్ వుంది.

అప్పుడనిపించింది 'ఛీ నాకిదేం బుద్ధి' అని.

(ఒక ఇంగ్లీష్ జోక్ ఆధారంగా)

14-7-84 విడుదల
శ్రీ శ్రీనివాసా వారి నవ నవలా మాలిక!

ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి-నివేదిత (డైరెక్ట్ నవల) ______ రూ. 20/-
వాసిరెడ్డి సీతాదేవి-ప్రణయ వీచికలు (జ్యోతి మాసపత్రిక సీరియల్) ______ రూ. 16/-
లల్లాదేవి - భార్గవనాగు (డైరెక్ట్ నవల) ______ రూ. 20/-
కె. రామలక్ష్మి-సుడిగాలి (డైరెక్ట్ నవల) ______ రూ. 16/-
గిరిజశ్రీ భగవాన్-ప్రేమప్రళయం (డైరెక్ట్ నవల) ______ రూ. 16/-

శ్రీ శ్రీనివాస పబ్లిషింగ్ హౌస్
ఎ.టి. అగ్రహారం, గుంటూరు-522004

Bachi